RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

మంగళవారం| 04.11.2025 | హైదరాబాద్ www.republichindustan.in






# ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ, 20 మంది మృతి

చేవెళ్ల, నవంబర్ 3 : చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. హైదరాబాద్–బీజాపూర్ రహదారిపై



కంకరతో లోడైన లారీ ఒక ఆర్టీసీ బస్సును ఎదురుగా ఢీకొట్టడంతో 20 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 40 మందికి పైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ప్రమాదం చోటు చేసుకున్న సమయంలో బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. బస్సు హైదరాబాద్ నుంచి తాండూర్ వైపు బయలుదేరగా, మీర్జాగూడ సమీపంలోని ఖానాపూర్ గేట్ వద్ద ఎదురుగా వచ్చిన లారీ



వేగం అదుపు తప్పి బస్సును ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు బస్సు ముందుభాగం పూర్తిగా ధ్వంసమైపోగా, పలువురు ప్రయాణికులు



అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న వెంటనే చేవెళ్ల పోలీసులు, స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందనే అనుమానం వ్యక్తమవుతోంది.



## చేవెళ్ల బస్సు ప్రమాదంపై తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సంతాపం

హైదరాబాద్, నవంబర్ 3 :

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. హైదరాబాద్–బీజాపూర్ హైవేపై జరిగిన ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మృతుల కుటుంబాలు తీవ్ర దుఃఖంలో ఉన్న ఈ సమయంలో దేవుడు వారికి ధైర్యం ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల సాయం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## జగజ్జేత భారత్.. తొలి వన్డే ప్రపంచకప్ విజయం




-ఫైనల్లో దక్షిణాఫ్రికాపై అద్భుత విజయం
-అదరగొట్టిన షెఫాలీవర్మ, దీప్తిశర్మ
-వోల్వార్ట్ సెంచరీ పోరాటం వృథా

ముంబై, నవంబర్ 3 :

భారత క్రికెట్ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టం నమోదు అయింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వన్డే ప్రపంచకప్ ట్రోఫీ ఎట్టకేలకు భారత్ దక్కించుకుంది. స్వదేశంలో నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో దక్షిణాఫ్రికాపై ఫైనల్లో గెలిచి, టీమ్ ఇండియా జగజ్జేతగా నిలిచింది. షెఫాలీ వర్మ, దీప్తి శర్మ అర్ధశతకాలతో భారత్ భారీ స్కోరు సాధించగా, సఫారీ కెప్టెన్ లారా వోల్వార్డ్ సెంచరీ పోరాటం వృథా అయింది. బంతితో దీప్తి శర్మ ఐదు వికెట్లు తీయడంతో దక్షిణాఫ్రికా ఓటమి పాలైంది. కోట్లాది భారతీయుల కలను సాకారం చేస్తూ మహిళామణులు మువ్వన్నెల పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించారు.

ఆదివారం నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ఉమెన్ ఇన్ బ్లూ 52 పరుగుల తేడాతో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. భారత్ నిర్దేశించిన 299 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో సౌతాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకే ఆలౌటైంది. లారా వోల్వార్డ్ (101; 98 బంతుల్లో, 11 ఫోర్లు, 1 సిక్స్) అద్భుతంగా పోరాడినా, మిగిలిన బ్యాటర్లు విఫలమవడంతో జట్టు

## టెక్ కంపెనీల్లో కలకలం.. లక్షకు పైగా ఉద్యోగుల తొలగింపు

ముంబై, నవంబర్ 3 :

టెక్ రంగంలో మళ్లీ కలకలం రేగింది. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ కంపెనీలు ఉద్యోగులను గణనీయంగా తొలగిస్తున్నాయి. కరోనా మహమ్మారి తరువాత టెక్ రంగం కాస్త కోలుకున్నట్లే కనిపించినా.. ఉద్యోగ కోతలు మాత్రం ఆగడం లేదు. ఈ 2025లోనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ టెక్ కంపెనీలు కలిసి 1 లక్ష మందికి పైగా ఉద్యోగులను తొలగించినట్లు లేఆఫ్స్ ఎఫ్‌వైఐ నివేదిక వెల్లడించింది. అమెజాన్, ఇంటెల్, నెస్లే, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి.

ఇటీవల విడుదలైన ఈ నివేదిక ప్రకారం 2025లో మొత్తం 218 కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకున్నాయి. ఫలితంగా ఈ ఏడాదిలోనే 1,12,732 మంది ఉద్యోగులు లేఆఫ్స్ బారిన పడ్డారు. టెక్ దిగ్గజాలు ప్రస్తుతం వ్యయ నియంత్రణ చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి. కరోనా అనంతరం వ్యాపార మార్పులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత, క్లౌడ్ సర్వీసులు, లాభదాయకత లక్ష్యాలు, అలాగే ఆర్థిక వృద్ధి మందగమనం – ఇవన్నీ కలిసి ఉద్యోగాల కోతలకు దారి తీసినట్లు నివేదిక పేర్కొంది.



సిలికాన్ వ్యాలీ నుంచి బెంగళూరు వరకు.. ప్రపంచంలోని అనేక టెక్ కంపెనీలు ఉద్యోగులను భారీగా తొలగించాయి. ఇంటెల్ సంస్థ ఈ ఏడాదిలోనే అత్యధికంగా 24,000 మందిని ఉద్యోగం నుంచి తీసేసింది. ఇది ఆ సంస్థ మొత్తం సిబ్బందిలో 22 శాతానికి సమానం. ఇక ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ 14,000

## అనిల్ అంబానీ ఆస్తులు ఈడీ సీజ్

)న్యూఢిల్లీ, నవంబర్ 3 :

ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీకి మరోసారి ఈడీ గట్టి షాక్ ఇచ్చింది. మనీ లాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తు జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా భారీ చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో అనిల్ అంబానీకి చెందిన 3,084 కోట్ల రూపాయల విలువైన 40కి పైగా ఆస్తులను అటాచ్ చేసింది.




## ఆడబిడ్డల చదువులపై కుట్ర చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

– కవిత ఆగ్రహం

రిపబ్లిక్ హిందూస్థాన్ , హైదరాబాద్, నవంబర్ 3 :

రాష్ట్రంలో ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థులతో పాటు ఆడబిడ్డల ఉన్నత విద్యా అవకాశాలను దూరం చేస్తున్నదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. "ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 2,500 పైగా కాలేజీలు మూతపడ్డాయి. విద్యార్థుల ఇంటర్నల్, సెమిస్టర్ పరీక్షలు నిలిచిపోయాయి. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై చేసిన దాడి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కవిత పేర్కొన్నారు, రూ.10 వేల కోట్లకు పైగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నా, ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని అన్నారు. "సెప్టెంబర్ 15లోపు రూ.1,200 కోట్లు విడుదల చేస్తామన్న హామీ నెరవేర్చకుండా కాలేజీలు మూతపడే స్థితికి వచ్చాయి. ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం" అని ఆమె వ్యాఖ్యానించారు. ఆడబిడ్డలకు ఉన్నత చదువులు అందకుండా చేయడం రేవంత్



రెడ్డి ప్రభుత్వ కుట్రగా పేర్కొంటూ, "పేదల చదువుల హక్కు కోసం తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని, విద్యార్థుల హక్కుల కోసం వీధుల్లోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నాం" అని కవిత హెచ్చరించారు.

మొదటి పేజీ తరువాయి భాగం

"ప్రతి విద్యార్థి భవిష్యత్తు కోసం ప్రజలు, విద్యార్థులు కలసి పోరాడాలి. విద్యను రాజకీయాల బలి పీఠం చేయడం ఆపాలి" అని ప్రభుత్వాన్ని సూటిగా ఎద్దేవా చేశారు.

---

మొదటి పేజీ తరువాయి భాగం

ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదం నెలకొంది. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ అధికారులు సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నారు.

---

మొదటి పేజీ తరువాయి భాగం

అక్టోబర్ 31న ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. అటాచ్ చేసిన ఆస్తుల్లో ముంబైలోని పాలి హిల్ ప్రాంతంలో ఉన్న అనిల్ అంబానీ నివాసం, న్యూఢిల్లీలోని రిలయన్స్ సెంటర్ భవనం, అలాగే ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, ముంబై, పూణె, థానే, హైదరాబాద్, చెన్నైల్లోని పలు నివాస, వాణిజ్య ఆస్తులు ఉన్నాయి.

అనిల్ అంబానీకి చెందిన గ్రూప్ కంపెనీలు వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో సీబీఐ, ఈడీ రెండు దర్యాప్తు జరుపుతున్నాయి.

---

మొదటి పేజీ తరువాయి భాగం

మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించింది. మైక్రోసాఫ్ట్, మెటా, గూగుల్ వంటి కంపెనీలు కూడా వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి.

యునైటెడ్ పార్సిల్ సర్వీస్ కూడా వ్యాపార పునర్వ్యవస్థీకరణలో భాగంగా 48,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించినట్లు అంతర్జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. వీరిలో 34,000 మంది ఆపరేషనల్ సిబ్బంది, 14,000 మంది మేనేజ్మెంట్ రోల్స్‌లో ఉన్న ఉద్యోగులు. అమెజాన్ సంస్థ మరో 30,000 మంది ఉద్యోగులను తొలగించే ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం.

ఇక దేశీయంగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కూడా వెనుకబడలేదు. జూలై–సెప్టెంబర్ త్రైమాసికంలో సుమారు 20,000 మంది ఉద్యోగులను తొలగించినట్లు సమాచారం. అధికారికంగా మాత్రం 2 శాతం (సుమారు 12,000 మంది) ఉద్యోగులను మాత్రమే తొలగించినట్లు ప్రకటించింది. అయితే, మరింత మంది ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కార్మిక శాఖకు ఫిర్యాదులు కూడా వెళ్లినట్లు తెలుస్తోంది.

అయితే ఈ నెగటివ్ పరిణామాల మధ్య కొంత ఊరటనిచ్చే వార్త కూడా ఉంది. మైక్రోసాఫ్ట్ సంస్థ ఏఐ విభాగంలో భారీగా నియామకాలు చేపట్టనున్నట్లు సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. టెక్ రంగంలో కృత్రిమ మేధస్సు ఆధారిత విభాగాల పెరుగుదలతో తిరిగి ఉద్యోగ అవకాశాలు వస్తాయని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం పరిస్థితులు కఠినంగా ఉన్నప్పటికీ.. టెక్ రంగం మరోసారి పుంజుకునే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. "సాంకేతిక పరిజ్ఞానం మార్పులు తాత్కాలిక ఒత్తిడిని తెస్తాయి కానీ, దీర్ఘకాలంలో కొత్త అవకాశాలు సృష్టిస్తాయి" అని నిపుణులు చెబుతున్నారు. టెక్ ప్రపంచం మరోసారి సమతుల్యం సాధించాలంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సస్టైనబుల్ టెక్నాలజీ దిశగా అడుగులు వేయాల్సిందే.

## వివో కొత్త ఫోన్ లాంచ్ —— తక్కువ ధరకే హై క్వాలిటీ!

హైదరాబాద్, నవంబర్ 3 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి)

పరస్తుతం చాలా వరకు స్మార్ట్ ఫోన్ కంపెనీలు తక్కువ ధరలోనే వాటర్, డస్ట్ రెసిస్టెన్స్ ఫీచర్‌తోపాటు భారీ బ్యాటరీ, మిలిటరీ గ్రేడ్ క్వాలిటీ కలిగిన ఫోనలన్ను రూపొందించి వినియోగదారులకు అందిస్తున్నాయి. అందులో భాగంగానే వినియోగదారులు కూడా అలాంటి ఫోనలన్ను కొనుగోలు చేసేందుకే ఆసక్తిని చూపిస్తున్నారు. ఇక ఇదే కోవలో వివో కూడా మరో నూతన స్మార్ట్ ఫోన్‌ను భారత మార్కెట్‌లో లాంచ్ చేసింది. వై19ఎస్ 5జి పేరిట ఈ ఫోన్‌ను విడుదల చేశారు. వై సిరీస్‌లో వివో విడుదల చేసిన లేటెస్ట్ ఫోన్ ఇదే కావడం విశేషం. ఈ ఏడాది వై19ఇ 4జి పేరిట ఓ ఫోన్‌ను లాంచ్ చేయగా, ఇప్పుడు వై19ఎస్ 5జి ఫోన్‌ను రిలీజ్ చేశారు. ఈ ఫోన్‌లో పలు అద్భుతమైన ఫీచరలన్ను అందిస్తున్నారు. ధర కూడా చాలా తక్కువగానే ఉండడం విశేషం.భారీ బ్యాటరీ..

వివో వై19ఎస్ 5జి ఫోన్‌లో 6.74 ఇంచుల డిస్‌ప్లేను ఏర్పాటు చేశారు. ఇది హెచ్‌డీ పలస్ రిజల్యూషన్‌ను, 90 హెడ్జ్ రిఫ్రెష్ రేట్‌ను కలిగి ఉంది. కనుక డిస్‌ప్లే క్వాలిటీగా ఉంటుందని చెపపవ్చ్చు. అద్భుతమైన దృశ్యాలను డిస్‌ప్లేపై వీక్షించవచ్చు. ఈ ఫోన్‌లో ఆక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ఆక్టాకోర్ ప్రాసెసర్‌ను ఏర్పాటు చేశారు. 6జీబీ వరకు ర్యామ్ లభిస్తుంది. ర్యామ్‌ను అదనంగా మరో 6జీబీ వరకు వర్చువల్‌గా పెంచుకునే వీలు కల్పించారు. అందువల్ల ఫోన్ వేగవంతమైన పరదరశనను ఇస్తుంది. ఇక ఈ ఫోన్‌లో ఆండ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టమ్ లభిస్తుంది. వెనుక వైపు 13 మెగాపికసల్ కెమెరాను ఇచ్చారు. ముందు వైపు 5 మెగాపికసల్ కెమెరా ఉంది. ఈ ఫోన్‌లో 6000ఎంఏహెచ్ భారీ కెపాసిటీ ఉన్న బ్యాటరీని ఏర్పాటు చేశారు. దీనికి 15 వాట్ల ఫాస్ట్ చార్జింగ్‌కు సపోర్ట్ లభిస్తుంది. అందువల్ల బ్యాటరీ వేగంగా చార్జింగ్ కూడా అవుతుంది.

మిలిటరీ గ్రేడ్ క్వాలిటీ, వాటర్, డస్ట్ రెసిస్టెన్స్..

ఈ ఫోన్‌ను 4జీబీ, 6జీబీ ర్యామ్, 64జీబీ, 128జీబీ స్టోరేజ్ ఆపషనలలో లాంచ్ చేశారు. మెమొరీని కార్డు ద్వారా 2టీబీ వరకు పెంచుకోవచ్చు. డ్యుయల్ సిమ్ వేసుకోవచ్చు. రెండు సిమ్ కార్డులు, ఒక మైక్రో ఎస్‌డీ కార్డుకు మొత్తం కలిపి 3 వేర్వేరు స్లాటలన్ను ఇచ్చారు. అందువల్ల ఇది హైబ్రిడ్ డ్యుయల్ సిమ్ స్లాట్ కాదు. ఫింగర్ ప్రింట్ సెన్సార్ పక్క భాగంలో ఉంటుంది. ఈ ఫోన్‌కు గాను మిలిటరీ గ్రేడ్ నాణయత్‌ను అందిస్తున్నారు. చాలా తక్కువ ధరలోనే ఈ ఫీచర్ లభిస్తున్న ఫోనలలో ఇదొకటి కావడం విశేషం. అలాగే ఈ ఫోన్‌కు గాను ఐపీ64 డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెంట్ ఫీచర్ కూడా ఉండడం విశేషం. ఇందులో 5జి సేవలను ఉపయోగించుకోవచ్చు. డ్యుయల్ 4జి వీవోఎల్‌టీఈ ఫీచర్ కూడా లభిస్తుంది. డ్యుయల్ బ్యాండ్ వైఫై, బ్లూటూత్ 5.2, యూఎస్‌బీ టైప్ సి వంటి అదనపు సదుపాయాలను సైతం ఇందులో అందిస్తున్నారు.




ధర వివరాలు..


వివో వై19ఎస్ 5జి ఫోన్‌ను మేజస్టిక్ గ్రీన్, టైటానియం సిలవర్ కలర్ ఆపషనలలో లాంచ్ చేశారు. ఈ ఫోన్‌కు చెందిన 4జీబీ ర్యామ్, 64జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.10,999 ఉండగా, 4జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.11,999గా ఉంది. అలాగే టాప్ ఎండ్ మోడల్ 6జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజ్ వేరియెంట్ ధరను రూ.13,499గా నిరణయించారు. ఈ ఫోన్‌ను అన్ని ఆఫ్‌లైన్ స్టోర్స్‌తోపాటు పలు ఎంపిక చేసిన ఆన్‌లైన్ స్టోర్స్‌లోనూ వికరయిస్తున్నారు.

---

# స్వాతంత్ర్య జ్యోతి.. వాసుదేవ బాలవంత్ ఫాడ్కే

ఎడిటోరియల్ , నవంబర్ 4 :

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో తొలి విప్లవ జ్యోతిగా నిలిచిన మహానుభావుడు వాసుదేవ బాలవంత్ ఫాడ్కే. నవంబర్ 4, 1845న మహారాష్ట్రలోని శిరూరులో జన్మించిన ఆయన, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా సశస్త్ర పోరాటం చేసిన తొలి భారతీయుడిగా గుర్తించబడతారు. ఆయన జీవితం స్వాతంత్ర్యానికి బీజం వేసిన తొలి దశగా, తర్వాతి తరాలకు ప్రేరణగా నిలిచింది. ఫాడ్కే చిన్నతనం నుంచే దేశభక్తి భావంతో నిండిపోయేవారు. పేదరికంలో పెరిగిన ఆయన, ప్రజల దుస్థితి, బ్రిటీష్ అధికారుల అన్యాయాలు, రైతుల నిరాశలు చూసి మనసు కలత చెందేది. ఉద్యోగం కోసం ప్రభుత్వ సేవలో చేరినప్పటికీ, అధికార యంత్రాంగంలో ఉన్న



దోపిడీ, అసమానతలు ఆయనను తిరుగుబాటుకు ప్రేరేపించాయి. ప్రజల స్వేచ్ఛ కోసం తన ప్రాణాన్ని అర్పించాలనే నిర్ణయం తీసుకున్నారు.

1870ల దశకంలో ఆయన "రామోజీ ఆర్మీ" అనే సైన్యాన్ని ఏర్పాటు చేశారు. ఇది పేదలు, రైతులు, కూలీలతో కూడిన స్వచ్ఛంద సైన్యం. ఈ బృందం రాత్రి దాడులు, గెరిల్లా యుద్ధ పద్ధతులు ఉపయోగించి బ్రిటీష్ సైన్యంపై దాడులు చేసింది. ఆ సమయంలో బ్రిటీష్ అధికారులే ఫాడ్కేను "భారత విప్లవానికి తండ్రి" అని పేర్కొన్నారు. ఆయన ఉద్యమం కేవలం స్వాతంత్ర్యం కోసం మాత్రమే కాకుండా, సమాజంలో సమానత్వం, పేదల u p l i f t m e n t కోసం కూడాను. ఫాడ్కే ఆలోచనల్లో గాంధీజీకి ముందుగానే అహింసాత్మక పోరాటం కన్నా సామాజిక న్యాయం ప్రాధాన్యం ఎక్కువగా కనిపించింది. ఆయన రాసిన ప్రసంగాలు, పత్రాలు అప్పట్లో యువతను ఉత్తేజపరిచాయి. "దేశం బానిసగా ఉండలేదని, దాన్ని బానిస చేయడం అన్యాయం" అనే



ఆయన వ్యాఖ్య, విప్లవ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది. క్రమంగా ఆయన విప్లవ ఉద్యమం దేశవ్యాప్తంగా వ్యాపించింది. పూనా, నాసిక్, సతారా ప్రాంతాల్లో ఫాడ్కేకు మద్దతుదారులు పెరిగారు. బ్రిటీష్ ప్రభుత్వం ఆయనను పట్టుకునేందుకు ప్రత్యేక బలగాలు ఏర్పాటు చేసింది. చివరకు 1879లో ఆయన పట్టుబడి కారాగారంలో నిర్బంధించబడ్డారు. అక్కడ కూడా ఆయన ధైర్యం తగ్గలేదు. జైలు గోడల మధ్య నుంచే "దేశం ఒక రోజు స్వేచ్ఛను పొందుతుంది" అనే విశ్వాసం ప్రకటించారు. 1883లో అండమాన్ జైలులో ఆయన మరణించినా, ఆయన ఆలోచనలు మాత్రం మరణించలేదు. ఆయన విత్తిన స్వాతంత్ర్య విత్తనం తర్వాతి తరాలైన తిలక్, గాంధీ, సుభాష్‌చంద్రబోస్‌ల హృదయాల్లో ఆవిర్భవించింది. మహారాష్ట్రలో ప్రతి సంవత్సరం ఆయన జయంతిని గౌరవంగా జరుపుకుంటారు.
వాసుదేవ బాలవంత్ ఫాడ్కే పేరు భారత చరిత్రలో సువర్ణ అక్షరాలతో చెక్కబడింది. ఆయన త్యాగం, ధైర్యం, దేశభక్తి మనకు ఎప్పటికీ స్ఫూర్తి. నేటి తరం యువత ఆయన జీవితం నుంచి నేర్చుకోవాల్సిన విషయం — "దేశం కోసం త్యాగం చేయడం అంటే కేవలం యుద్ధం చేయడం

# ప్రాణాంతకమవుతున్న ప్రయాణం

*- బస్సు ప్రమాదాలకు నియంత్రణ ఎక్కడ తప్పుతుంది*
*- పెరుగుతున్న బస్సు ప్రమాదాలు*
*- రహదారులపై ప్రాణాల పందెం!*

స్పెషల్ రిపోర్ట్

హైదరాబాద్, నవంబర్ 3 :

టీవల బస్సు ప్రమాదాలు వరుసగా జరుగుతుండటం ప్రజల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. రాష్ట్రాల్లోని జాతీయ రహదారులు, పట్టణ ప్రాంతాలు, పల్లె రోడ్లపై దాదాపు ప్రతి వారం ఏదో ఒక ఘోర ప్రమాదం జరుగుతోంది. చేవెళ్లలో ఇటీవల జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదం



20 ప్రాణాలను బలి తీసుకున్నది. అంతకు ముందు కర్నూలు, అనంతపురం, నిజామాబాద్, నల్గొండ జిల్లాల్లో కూడా ఇలాంటి ఘటనలు సంభవించాయి. ప్రజా రవాణా వ్యవస్థలో భద్రతపై గంభీరమైన చర్చ జరగాల్సిన సమయం ఆసన్నమైంది.
ప్రమాదాల వెనుక అనేక కారణాలు దాగి ఉన్నాయి. అధిక వేగం, డ్రైవర్ అలసట, వాహనాల రక్షణలో నిర్లక్ష్యం, రోడ్ల దుస్థితి — ఇవన్నీ కలిపి ప్రాణాంతక ఫలితాలు ఇస్తున్నాయి. చాలా బస్సులు సాంకేతికంగా పాతబడి, రోడ్డుపై నడవకూడని స్థితిలో ఉన్నప్పటికీ ప్రయాణాలు కొనసాగుతున్నాయి. ప్రయాణికుల సంఖ్యను మించి టికెట్లు ఇస్తూ, రాత్రి వేళల్లో అతి వేగంగా





నడిపే ఘటనలు కూడా తరచూ బయటపడుతున్నాయి.

ప్రభుత్వం, రవాణా సంస్థలు ప్రతిసారి విచారణలు చేస్తామని, చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తున్నప్పటికీ, ఫలితాలు మాత్రం కనిపించడం లేదు. డ్రైవర్‌లకు తగిన విశ్రాంతి లేకపోవడం, షెడ్యూల్‌లలో ఒత్తిడి, బస్సు ఫిట్‌నెస్‌పై పర్యవేక్షణ లోపం వంటివి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలు కూడా తగిన స్థాయిలో లేవన్నది వాస్తవం.
సామాన్య ప్రజలకు రవాణా భద్రతా చర్యలపై అవగాహన పెంపొందించడం అత్యంత కీలకం. బస్సు ఎక్కే ముందు వాహనం స్థితి, డ్రైవర్ ప్రవర్తన వంటి అంశాలు గమనించడం అవసరం. అదే సమయంలో, ప్రభుత్వం ప్రతి రవాణా శాఖలో క్రమపద్ధతిగా ఫిట్‌నెస్ తనిఖీలు చేయడం తప్పనిసరిగా మార్చాలి. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు, సిగ్నలింగ్ వ్యవస్థలు, సీసీటీవీ పర్యవేక్షణ పెంచితే అనేక ప్రాణాలు రక్షించవచ్చు.
ప్రతి ప్రమాదం వెనుక ఉన్న బాధ ఒక కుటుంబం నాశనం అవుతోంది. కాబట్టి "అతి వేగం జీవన వేగం కాదు" అనే అవగాహన ప్రతి ఒక్కరిలో ఏర్పడాలి. రవాణా సంస్థలు, అధికారులు, ప్రజలు — ముగ్గురూ కలిసి కట్టుగా వ్యవహరించినప్పుడే రహదారులు సురక్షితంగా మారతాయి. లేకపోతే ఈ దారుణాలు కొనసాగుతూనే ఉంటాయి.

---

# దేశ గర్వం — మేజర్ సోమనాథ్ శర్మ వీరగాథ!

దేశ గర్వం — మేజర్ సోమనాథ్ శర్మ వీరగాథ

నవంబర్ 3 : భారత రక్షణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన పేరు మేజర్ సోమనాథ్ శర్మ. ఆయన పేరు చెప్పగానే ప్రతి భారతీయుని మనసులో గౌరవం, దేశభక్తి కలగలిసి వెలిసిపోతాయి. దేశ సార్వభౌమత్వం కోసం తన ప్రాణాలను అర్పించిన తొలి వీరుడిగా ఆయన పేరు పరమ్ వీర్ చక్ర చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయింది. 1947లో కాశ్మీర్‌లో జరిగిన మొదటి ఇండో-పాక్ యుద్ధంలో ఆయన ప్రదర్శించిన ధైర్యం నేటికీ సైనిక చరిత్రలో బంగారు అక్షరాలతో చెక్కబడి ఉంది.

మేజర్ సోమనాథ్ శర్మ 1923 జనవరి 31న హిమాచల్ ప్రదేశ్‌లోని డడోనాలో జన్మించారు. ఆయన తండ్రి అమర్నాథ్ శర్మ ఇండియన్ ఆర్మీకి చెందిన మెజర్ జనరల్ హోదాలో ఉన్నారు. చిన్నతనం నుంచే సోమనాథ్‌లో దేశసేవ పట్ల ఆసక్తి కలిగింది. సైనిక కుటుంబంలో పెరిగినందున ఆయనకు శౌర్యం, క్రమశిక్షణ, దేశాభిమానం సహజ గుణాలుగా మారాయి. నేషనల్ డిఫెన్స్ అకాడమీ (NDA)లో శిక్షణ పూర్తిచేసిన తర్వాత కుమావు రెజిమెంట్‌లో చేరారు. యుద్ధానికి ముందు జరిగిన అఘోరమైన కాశ్మీర్ సంక్షోభంలో ఆయన పాత్ర అసాధారణమైనది. 1947 అక్టోబరులో పాకిస్తాన్ నుంచి తెర్రర్ దాడులు ప్రారంభమయ్యాయి. కాశ్మీర్‌ను తమ కబ్జాలోకి తీసుకోవాలన్న ప్రయత్నంలో శత్రువులు గిరిజన మిలీషియా పేరుతో సైన్యాన్ని పంపారు. ఈ పరిస్థితుల్లో భారత సైన్యం తక్షణమే స్పందించగా, ఆ ఆపరేషన్‌లో ముందుండి పోరాడింది మేజర్ సోమనాథ్ శర్మ ఆధ్వర్యంలోని 4వ కుమావు బెటాలియన్. నవంబర్ 3న బడ్గామ్ ప్రాంతంలో ఆయన బెటాలియన్‌పై శత్రువులు విపరీతంగా దాడి చేశారు. సంఖ్యలో ఎక్కువగా ఉన్నా, ఆయుధ శక్తిలో తక్కువగా ఉన్నా, సోమనాథ్ శర్మ వెనుకడుగు వేయలేదు. ఆయన ధైర్యం, నాయకత్వం సైనికులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది.
యుద్ధం తీవ్రస్థాయికి చేరుకున్న సమయంలో ఆయన ఒక మోర్టార్ బాంబు దెబ్బతో గాయపడ్డారు. చేతులు నశించినా, తాను యుద్ధభూమి విడిచి వెళ్లకూడదని నిర్ణయించుకున్నారు. తన రేడియో ద్వారా ఆఖరి సందేశం పంపించారు "శత్రువు మన ముందే ఉంది, నా సైనికులు వీరోచితంగా పోరాడుతున్నారు. మనం చివరి వరకు యుద్ధం చేస్తాం. నా ప్రాణం పోయినా, భారతదేశం గెలుస్తుంది."
అదే ఆయన చివరి మాట. కొద్దిసేపటికే ఆయన యుద్ధభూమిలో వీర మరణం పొందారు. కానీ ఆయన ధైర్యంతో శత్రు సైన్యం వెనక్కి తగ్గి, కాశ్మీర్ భారత ఆధీనంలో కొనసాగింది. ఆ పోరాటం భారతదేశ భౌగోళిక ఏకతను కాపాడిన చారిత్రక మలుపుగా నిలిచింది. మేజర్ సోమనాథ్ శర్మ మరణానంతరం దేశం ఆయనకు అత్యున్నత గౌరవంగా పరమ్ వీర్ చక్ర ప్రదానం చేసింది. ఇది భారత రక్షణ చరిత్రలో మొదటి పరమ్ వీర్ చక్ర అవార్డు. ఆయన కుటుంబం త్యాగానికి ప్రతీకగా నిలిచింది. ఆయన చెల్లెలు, సోదరులు కూడా తరువాత భారత సైన్యంలో కీలక పదవులు చేపట్టడం గమనార్హం.
సోమనాథ్ శర్మ వీరగాథ మనకు చెబుతోంది — దేశభక్తి అనేది మాటలలో కాదు, కర్తవ్య నిబద్ధతలో ఉంటుందని. శత్రువు చేతిలో మృతిని చూసి భయపడకుండా, ధర్మం కోసం త్యాగం చేయడం మన జాతి స్ఫూర్తికి సాక్ష్యం. ఈ తరం యువత మేజర్ శర్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి. ఆయనలాంటి సైనికుల వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం. భారత సైనికుడి యూనిఫాం కేవలం గౌరవానికి ప్రతీక కాదు, అది త్యాగం, ధైర్యం, దేశసేవకు ప్రతిజ్ఞ. మేజర్ సోమనాథ్ శర్మ ఈ సత్యాన్ని తన రక్తంతో రాసి చూపించారు. ప్రతి నవంబర్ 3న దేశం ఆయనను స్మరించుకుంటుంది, కానీ ఆయన స్ఫూర్తి మాత్రం ప్రతీరోజూ మన హృదయాల్లో నిలిచిపోవాలి.

"దేశం కోసం ప్రాణం ఇచ్చిన వారు అమరులు; వారి త్యాగమే మన స్వేచ్ఛకు మూలం." మేజర్ సోమనాథ్ శర్మ పేరు ఆ అమరులలో అగ్రగామి. ఆయనను స్మరించడం అంటే దేశభక్తిని గౌరవించడం.







## భారత మహిళా జట్టుకు గ్లోబల్ కంపెనీల అభినందనలు

ముంబై, నవంబర్ 3 : 2025 మహిళల ప్రపంచకప్‌లో విజయం సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టును ప్రపంచ టెక్ దిగ్గజాలు అభినందించాయి. క్రీడల్లో ఇదొక చారిత్రాత్మక క్షణమని



పేర్కొన్నాయి. భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ 1983, 2011 ప్రపంచకప్ విజయాలను గుర్తుకు తెచ్చిందని గూగుల్ అధిపతి సుందర్ పిచాయ్ అన్నారు.

ఫైనల్‌పై స్పందించిన ఆయన “ఇది ఉత్కంఠభరితమైన మహిళల ప్రపంచకప్ ఫైనల్. నిజంగా 1983, 2011 విజయాలను గుర్తు చేసింది. టీమ్‌ఇండియాకు హృదయపూర్వక అభినందనలు. ఈ విజయం ఒక కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తుంది. దక్షిణాఫ్రికా కూడా అద్భుతంగా ఆడింది” అని పేర్కొన్నారు.

అటు మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల కూడా భారత జట్టును ప్రశంసించారు. “దీంతో క్రీడా చరిత్రలో కొత్త అధ్యాయాలు లిఖించబడ్డాయి. అడ్డంకులు బద్దలయ్యాయి. దిగ్గజాలు జన్మించాయి. ఉమెన్ ఇన్ బ్లూ ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్లు. తొలి ఫైనల్ ఆడిన దక్షిణాఫ్రికాకు కూడా ఇది గౌరవకరం. మహిళా క్రికెట్‌కు ఇది చారిత్రాత్మక రోజు” అని సత్య నాదెళ్ల అన్నారు.




# హర్మన్‌ప్రీత్ సేనకు బీసీసీఐ బహుమతి

ముంబై, నవంబర్ 3

ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌ను సాధించి సుదీర్ఘ భారత క్రికెట్ చరిత్రలో సువర్ణ అధ్యాయం లిఖించింది హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ఉమెన్ ఇన్ బ్లూ జట్టు. ఈ విజయంపై బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై విజయం సాధించిన టీమ్ ఇండియాకు రూ.51 కోట్లు బహుమతిగా అందజేస్తున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా




వెల్లడించారు.

దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మహిళల వన్డే ప్రపంచకప్‌ను స్వదేశంలోనే భారత్ సొంతం చేసుకుంది. ఆదివారం సుమారు 40 వేల మంది అభిమానుల సమక్షంలో నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి కొత్త చరిత్ర సృష్టించింది. భారత్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని చేధించే క్రమంలో సౌతాఫ్రికా జట్టు 45.3 ఓవర్లలో 246 పరుగులకే ఆలౌటైంది.

సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ (101; 98 బంతుల్లో, 11 ఫోర్లు, 1 సిక్స్) అద్భుత శతకంతో పోరాడినా, ఇతర బ్యాటర్లు విఫలమవడం జట్టును కాపాడలేదు. బ్యాట్‌తో అద్భుతంగా ఆడిన దీప్తి శర్మ బంతితోనూ (5 వికెట్లు 39 పరుగులకు) రాణించి సఫారీ జట్టును కట్టడి చేసింది.

టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు సాధించింది. షెఫాలీ వర్మ (87; 78 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), దీప్తి శర్మ (58; 58 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (45; 58 బంతుల్లో, 8 ఫోర్లు) అద్భుత ఇన్నింగ్స్ ఆడారు. ‘మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్’గా షెఫాలీ వర్మ నిలిచింది. టోర్నీలో 215 పరుగులు, 22 వికెట్లతో దీప్తి శర్మ ‘మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్’ అవార్డు గెలుచుకుంది.

**ప్రైజ్‌మనీ వివరాలు**

విజేత భారత్ జట్టు – 44 లక్షల 80 వేల డాలర్లు (రూ.39 కోట్లు 80 లక్షలు)



రన్నరప్ దక్షిణాఫ్రికా – 22 లక్షల 40 వేల డాలర్లు (రూ.19 కోట్లు 90 లక్షలు)

సెమీఫైనల్ జట్లు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ – చెరో 11 లక్షల 20 వేల డాలర్లు (రూ.9 కోట్లు 94 లక్షలు)

ఐదో, ఆరవ స్థానాల్లో శ్రీలంక, న్యూజిలాండ్ – చెరో 7 లక్షల డాలర్లు (రూ.6 కోట్లు 21 లక్షలు)

ఏడో, ఎనిమిదో స్థానాల్లో బంగ్లాదేశ్, పాకిస్థాన్ – చెరో 2 లక్షల 80 వేల డాలర్లు (రూ.2 కోట్లు 48 లక్షలు)

అలాగే ప్రపంచకప్‌లో పాల్గొన్న ఎనిమిది జట్లకు గ్యారంటీ మనీగా చెరో 2 లక్షల 50 వేల డాలర్లు (రూ.2 కోట్లు 22 లక్షలు) లభించాయి. లీగ్ దశలో సాధించిన ప్రతి విజయానికి 34 వేల 314 డాలర్లు (రూ.30 లక్షల 47 వేలు) చొప్పున బహుమతిగా అందాయి.

మొదటి పేజి తరువాయి భాగం

ఓటమిని తప్పించుకోలేకపోయింది.

టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు సాధించింది. షెఫాలీ వర్మ (87; 78 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), దీప్తి శర్మ (58; 58 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (45; 58 బంతుల్లో, 8 ఫోర్లు) రాణించారు. మ్యాచ్ ఉత్తమ ఆటగాడిగా షెఫాలీ వర్మ నిలిచింది. టోర్నీలో 215 పరుగులు, 22 వికెట్లతో దీప్తి శర్మ టోర్నీ ఉత్తమ ఆటగాడిగా ఎంపికైంది.

**షెఫాలీ దూకుడు**

నాకౌట్ దశలో జట్టులోకి వచ్చిన షెఫాలీ కీలక మ్యాచ్‌లో దూకుడుగా ఆడి తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంది. స్మృతి మంధానతో తొలి వికెట్‌కు 104 పరుగులు జోడించి బలమైన పునాది వేసింది. అర్ధశతకం పూర్తిచేసిన అనంతరం 28వ ఓవర్లో ఔటైన ఆమె ఇన్నింగ్స్ జట్టుకు దిశానిర్దేశం చేసింది.

**వోల్వార్డ్ పోరాటం**

సఫారీ జట్టు కెప్టెన్ లారా వోల్వార్డ్ అద్భుత శతకంతో ఆకట్టుకుంది. కానీ ఆమె పోరాటానికి తోడుగా మిగిలిన బ్యాటర్లు నిలువలేకపోవడంతో సౌతాఫ్రికా చేతులెత్తేసింది. రాధా యాదవ్, షెఫాలీ, దీప్తి బౌలింగ్‌లో వికెట్లు తీసి భారత్‌ను విజయ మార్గంలో నడిపించారు.

దీప్తి మ్యాజిక్ భారత బౌలర్ దీప్తి శర్మ 5 వికెట్లు తీయడం ద్వారా మ్యాచ్‌ను పూర్తిగా భారత్ వైపు తిప్పింది. లారా వోల్వార్డ్, ట్రయాన్, డెర్క్‌సెన్ వంటి కీలక బ్యాటర్లను ఔట్ చేసి ప్రత్యర్థి ఆశలను ఛిద్రం చేసింది. కలల కప్ సొంతం

భారత మహిళల జట్టు తొలిసారి ఐసీసీ వన్డే ప్రపంచకప్ గెలుచుకోవడం చరిత్రాత్మక ఘట్టం. అబ్బాయిల విజయాల తరహాలో అమ్మాయిలు కూడా ప్రపంచాన్ని జయించి భారత క్రీడా చరిత్రలో సువర్ణ అధ్యాయం లిఖించారు. సొంత గడ్డపై సాధించిన ఈ విజయం వారికి మాత్రమే కాకుండా మొత్తం దేశానికి గర్వకారణం అయింది.

ఏడాది క్రితం అబ్బాయిలు సఫారీలను ఓడించి టీ20 ప్రపంచకప్ గెలిచిన సందర్భం గుర్తుచేసేలా మహిళామణులు వన్డేలో అదే ప్రతాపాన్ని ప్రదర్శించారు. ఇంతకుముందు రెండు సార్లు చేజారిన వన్డే కప్‌ను మూడో ప్రయత్నంలో కైవసం చేసుకున్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలోని ఈ జట్టు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా వంటి బలమైన జట్లను ఓడించి టైటిల్ దక్కించుకుంది.

**ప్రయాణం – విజయ కథనం**

టోర్నీని శ్రీలంకపై ఘన విజయం సాధిస్తూ ప్రారంభించిన భారత్ పాకిస్థాన్‌ను చిత్తు చేసి ఊపందుకుంది. మధ్యలో మూడు ఓటములతో వెనకబడినా, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌పై గెలిచి సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీస్‌లో ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై గెలిచి చరిత్ర సృష్టించింది.

ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతీక రావల్ మంచి ఆరంభాలు అందించగా, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్, దీప్తి శర్మ, రీచా ఘోష్ కీలక పాత్ర పోషించారు. బౌలింగ్‌లో క్రాంతిగౌడ్, రేణుకా ఠాకూర్, శ్రీచరణి, దీప్తి శర్మ వికెట్ల వేట కొనసాగించారు.

భారత మహిళల జట్టు ఏ ఫార్మాట్‌లో అయినా ఐసీసీ ట్రోఫీ గెలుచుకోవడం ఇదే మొదటిసారి. ఈ విజయంతో భారత క్రికెట్ చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది.





